
సేల్స్ కౌంటర్‌లో వుండే సేల్స్‌గరల్ మనసు ఎలా వుంటుంది?

# సేల్స్ గర్ల్

ఎం.వి. కృష్ణారావు



సరిగ్గా క్లోజ్ చేసే సమయానికి వస్తారు. కొస్త ముందువస్తే ఏం పోయిందో అనుకొంది వనజ.

మనం సరిగ్గా టైమ్‌కి వచ్చాం. ఏమంటావ్ అన్నట్టు చూశాడు పక్కవాణ్ణి.

దట్స్ట్రూ!

ఏం కావాలండి?

ఆ షాంపూ ఎంతండి?

పెద్దది 9-50; చిన్నది 5-80

ఆ పక్కది

12-00

ఆ చిన్నది

7-50

గురూ, ఆ చిన్నది 7-50 ట!

కిసుక్కున నవ్వాడు పక్కనున్న గడుగ్గాయి.

ఒక్కసారి అందరి మొహాలు అరవై కాండిల్స్‌లా వెలిగాయి.

వనజ మనసు చివుక్కుమంది.

క్లోసింగ్ టైమ్ అయింది. చెప్పండి ఏం కావాలో.

ఏం వద్దులెండి. చాలా ఖరీదు. అంటూ వెళ్ళిపోయారు.

డర్టీ ఫెలోస్ అనుకొంది.

ఈ ఉద్యోగంలో చేరి రెండురోజు లయింది. ఇంకా ఈ వాతావరణం, వచ్చే పోయే జనాలు అలవాటు కాలేదు. అస్సలు ఈ మగవాళ్ళు కొంటానికే వస్తారో-చూట్టానికే వస్తారో అర్థం కావటంలేదు వనజకి. ఎలా అర్థం తీశాడు వాడు. ఆ చిన్నది 7-50 ట. ఈ మనుష్యుల్ని.... ఛి ఛీ అనుకొంది.

వనజ పని చేసేది సూపర్‌బజార్లో. సేల్స్ గర్ల్‌గా ఉద్యోగం దొరకగానే కష్టాలు గట్టెక్కుతాయి అనుకొంది. వచ్చేది ఏ నూట ఎనభయ్యో అయినా "బతుక్కు బరువుండదంత" అని అనుకొంది.

ఈ సమాజానికి, ఈ కాలానికి, ఈ కష్టాలకి ప్రతీకలన్నీ వనజ ఫామిలీలో ఉన్నాయి. అవన్నీ తరచి చూసుకోవాలని అనిపించదు. ఎందుకంటే కంటికి కన బడుతూ, చేతికి అందనంత దూరంలో అయినవి, కానివి ఎన్నోరకాల సుఖాలు చూస్తూ ఆనందిస్తూ కాలం గడిపేస్తూ ఉంటుంది. పాపం అనిపిస్తుంది నాకు వన జని చూసినప్పుడల్లా. ఎందుకంటే 'దేవుడు చెక్కిన బొమ్మలా' వుంటుంది. ఈ కాలానికి ప్రతీకగా బట్టలు కడుతుంది. వున్నదాంట్లో తన అందాల్ని కంప్యూటర్‌లా మల్టిప్లై చేస్తూ వుంటుంది.

అందుకే వనజ సూపర్ బజార్లో జాయిన్ అవ్వగానే జనరల్ కాస్మొటిక్స్ కౌంటర్‌కి రష్ ఎక్కువైంది. అది ఆమె తప్పు కాదు కదా!

అవన్నీ చూసినప్పుడల్లా ఇన్ని రంగుల్లో, ఇన్ని రకాల మందుల్లో, ఇన్ని రకాల సెంట్లలో, ఇన్ని రకాల పేస్టల్లో అస్సలు జనాలు ఎలా బతుకుతున్నారబ్బా అని మొదటి రోజు ఆశ్చర్యపోయింది.

టోపజ్ ఒక పాకెట్ ఇవ్వండి.

రఘు! ఎరాస్మిక్ వాడరా, దట్స్ బెటర్ ఐ ఫీల్.

కానీ. టోపజ్ నా బ్రాండ్. గడ్డం తడుముకొన్నాడు రఘు.

పాపం! గడ్డం గీసి నాలుగు రోజులయిందేమో అనుకొంది వనజ.

ఫర్‌హాన్స్ ఫామిలీ సైజు ఒకటివ్వండి.

ఫర్‌హాన్స్‌కి ఫోమ్ రాదు బ్రదర్, సిగ్నల్ వాడు.

నోనో, ఇక్కడి వాటర్‌లో ఫ్లోరైడ్ కంటెంట్స్ ఎక్కువ. సిగ్నల్‌లో ఇంకా

ఫ్లోరైడ్ ఉన్నాయి. దటీజ్ నాట్ గుడ్ ఫర్ హెల్త్.

నోమాన్; నా నోటి దుర్వాసనకి డాక్టర్ ప్రిస్క్రైబ్ చేశాడు. నా నోరు దుర్వాసన లేదులే అని నవ్వాడు అతను. సరిగ్గా కౌంటర్ దగ్గరే వీళ్ళకి శాస్త్రాలన్నీగుర్తుకి వస్తాయేమో అనుకొంది.

అవతలి పక్క వాళ్ళు వీళ్ళ మాటలు ఆల కిస్తూనే, వనజకేసి తిరిగి 'ఇటు వింటారా' అన్నాడు.

అంటే నేను....అన్నట్టు వాళ్ళ వేపు చూసింది.

షీకాయ్ సోపు, ఒక రిన్, సర్ఫ్ చిన్న పాకెట్ ఇవ్వండి.

పేస్ట్ల బేరం : బిల్లు రాశిస్తారా?

తనేదో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చున్నట్టు.

ఇస్తానుండు అన్నట్టుచూసి, ఇంకేం కావాలన్నట్టు షికాయ్ సోపుకేసి తిరిగి చూసింది.

బిల్లు ఇస్తేచాలు అన్నట్టు డబ్బు బయటకి తీసిందా సోపు. బిల్లు బిల్లు బిల్లు.

ఏం నేనేమన్నా వీళ్ళ డబ్బులు తీసుకొంటున్నానా? బిల్లు బిల్లని ఒకటే అరుస్తారు. అనుకొని బిల్లు బరికి యిచ్చింది వాళ్ళకి.

అబ్బ ఒకటే రష్, "ఛస్తున్నా" అనుకొంది మొదటి సారిగా.

వెస్సల్స్ కౌంటర్లో గర్ల్స్ నవ్వుకొంటున్నారు.

తుక్కు డిమాండ్. తిరిక లేకుండా పోతోంది.

కవకవ లాడారు వాళ్ళంతా.

కాస్త రష్ తగ్గగానే వెస్సల్స్‌కౌంటర్ నుంచి సరోజ పరిగెత్తుకొచ్చి "మేనేజర్ని. మరొకర్ని తోడుగా వెయ్యమనరాదా" అని సలహా ఇచ్చింది.

బాగానే ఉంది. ఆ మానవుడికి తెలియదేమిటి?

ఆ. ఆ, తెలుస్తుంది తెలుస్తుందంటూ వెళ్ళిపోయింది సరోజ. లంచ్‌కి వెళ్ళేటప్పుడు ఓ రిక్వస్టు పారేసింది మేనేజర్‌కి. రష్ ఎక్కువగా ఉంటే అలాగేచేద్దాం అన్నాడు.

సన్నగా పొడుగ్గా, నిన్నటిరోజు ఆకలి ఇంకా ఇవాళ లేదనట్టుగా జిడ్డు కారుతున్న మొహం, కాటన్ పాంటు, చిరగనిషర్టుతో అవతారం తోడుగావచ్చాడు, సేల్స్‌మన్‌గా. కొంచెం దిగులు పడింది వనజ. కాస్త ట్రిమ్ముగా అయితే వచ్చేనష్టం ఏంటోనని.

నా పేరు రామావతారం-పరిచయం చేసుకొన్నాడు. నేను వనజని - అందరితోను

శుభకార్యములను శోభాయమానము చేయగల
పట్టు చీరలకు

## వనిత శారీ సెంటర్

కొత్తగూడెం.

అందరినీ అలరించే సినీ వారపత్రిక
"జ్యోతిచిత్ర" చదవండి



శుభ వార్త
నాడి ప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

**డా॥ ఎస్. ఎస్. రావు, M.B.H., R.M.P.**
గారిని సంప్రదించండి

**రావూస్ (ప్రోడక్ట్సు) & క్లినిక్,**
చింతలబస్తి. 6-2-961, ఖైరతాబాదు.
హైదరాబాద్—500 004. (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీర బలహీనత, పూర్తిగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి సన్నముగా నుండి ఏ మందువలన లావు కాక పోవుట. అంగములు వుండవలసిన సైజులో వుండకపోవుట, నరముల బలహీనత మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండెదడ, రక్త ప్రసరణ ఎక్కువ కావడం లేక తక్కువ గావడం, సర్వ విధములగు దగ్గులు, ఉబ్బసం, పొట్ట కడుపు ఎత్తుగా పెరగడం, జలోదరం. కడుపు నొప్పి, గ్యాస్ట్రిక్ ట్రబుల్స్, లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట. స్త్రీల ముట్టుకుట్టు నొప్పి కుసుమవ్యాధి. (ఏ రంగైనా సరే). మూత్ర వ్యాధులు, మూలశంక, వరిబీజం, సుఖవ్యాధులు, స్త్రీలకుగాని పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట. వీపు నొప్పి, నడుము నొప్పి, కీళ్ళ వ్యాధులు. వాపు, నీరు చేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము దళసరి ఎక్కుట. బోదవాపు, జ్వరం పక్షవాతం మొదలైన వ్యాధులు దీర్ఘవ్యాధులుగా పరిణమించినప్పుడు మాత్రమే వీరు చికిత్స చేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించుకాలము : ఉదయం 7 గంటల నుండి సా॥ 5 గంటలవరకు.
పరీక్ష ఫీజు : రు. 12/-. చికిత్సకు అదనం.

క్యాంపు : నవంబరు నెల 4వ తేదీ కర్నూలు, రవిప్రకాశ్ లాడ్జి, 5వ తేదీ అనంతపూర్. హోటల్ సప్తగిరి. 6వ తేదీ : గుంటకల్, శ్రీలాడ్జి. 7వ తేదీ కడప, ప్రతాప్ లాడ్జి స్టేషన్ రోడ్. 8వ తేదీ : తిరుపతి. భీమాస్ అనెక్స్ లాడ్జి. 9వ తేదీ ; మదనపల్లి, శ్రీలాడ్జి. 10వ తేదీ : చిత్తూరు, M. S. R. లాడ్జి. 11, 12 తేదీలు : మద్రాసు, కోమల విలాస్. 5 ప్రాన్సిస్ జోసఫ్ స్ట్రీటు, (జి. టి.). 13వ తేదీ ; నెల్లూరు రాఘవవిహార్. 14వ తేదీ ఒంగోలు. అభిలాష్ లాడ్జి. 15వ తేదీ : గుంటూరు. ఉడిపి శ్రీకృష్ణభవన్ స్టేషన్‌రోడ్. 16, 17 తేదీలు ; వైజాగ్, బృందావన్ లాడ్జి, డాబా గార్డెన్స్. 18 19 తేదీలు రాజమండ్రి, కాంతి నివాస్ లాడ్జి. 20వ తేదీ : కాకినాడ, శాంతినివాస్ లాడ్జి. గవర్నమెంటు హాస్పిటల్ ఎదుట. 21వ తేదీ : ఏలూరు. హోటల్ మధులత. 22. 23 తేదీలు : విజయవాడ, మోడరన్ కేఫ్, గాంధీనగర్. 24వ తేదీ : ఖమ్మం మయూర్ కేఫ్ (శేష్‌మహల్ లాడ్జి) 25వ తేదీ : వరంగల్, నటరాజ్ హోటల్. 26వ తేదీ నుండి హెడ్డాఫీసు.

SWASTIK




పరిచయాలు ముగిశాయి. కౌంటర్‌కి వచ్చే బోయిస్ "కొంచంయిది"గా చూస్తున్నట్టు అనిపించింది వనజకి. ఇంక వీళ్ళు రారేమో.

పాండ్స్ కోల్డ్ క్రీమ్ ఇవ్వండి.

ఇంకా క్లినిక్ షాంపూ పెద్ద బాటిల్ ఇవ్వండి. ఓ రెండునెల్లు సరిపోతుంది. అతనే ఎక్స్‌ప్లనేషన్.

పేంటేన్ హేర్ ఆయిల్ ఇవ్వండి.

పియర్స్ ఓ రెండు ఇవ్వండి. దట్సాల్.

నలభై రూపాయల బిల్.

గిర్రున కళ్ళు తిరిగాయి వనజకి. నానెల బతుకులో నాలుగో వంతు ఆఫ్టరాల్ వంటికి రాసుకోటానికీ, పూసుకోటానికీ నా? మైగాడ్? అనుకొంది. అంతలోనే. అవున్లే డబ్బున్న వాళ్ళు అనుభవించక చస్తారా అనుకొంది.

ఉద్యోగం వచ్చాక రాత్రిళ్ళు సరిగా నిద్ర పట్టటంలేదు. తలంతా ఆలోచన్ల మయం, రాత్రంతా కలలే.

ఆ కలల్లో తనేదో ఊహాలోకంలో విహరిస్తోంది. చేతిలో అందమైన హాండ్ బాగ్. ఒంటిమీద ఓ నైలాక్స్ ఉలీఉలీ శారీ, మాచింగ్ జాకెట్....కంపెనీ బ్రాసరీ+పెటీకోట్. చలికి పైన కప్పుకొన్న అతి అందమైన ఖరీదైన శాలువా, హైహీల్స్, ఎయిట్ (8) షేపులో తలముడి, పెదాలకి లిప్‌స్టిక్, బుగ్గలకి రోజ్. ఆహా, తనెంత అందంగా ఉంది. బెంజ్ కంపెనీ డీసిల్ కార్‌లో దిగి తను అలా గాల్లో తేలుతున్నట్టుగా నడుస్తూ, సూపర్ బజార్లో అడుగు పెట్టింది. ఆడ, మగ అంతా తన కేసే ఎంతో ఇదిగా చూస్తున్నారు. మొహాన్ని ఓ చిరునవ్వు పులుముకొని జనరల్ కాస్మాటిక్స్ కౌంటర్లో తను ఆర్డర్ చెస్తోంది. ఆర్డర్ చేస్తూనే పక్కవాళ్ళు ఏమనుకొంటున్నారో గమనిస్తూనే ఉంది. వెస్సల్స్ కౌంటర్‌లోను, గార్మెంట్స్ కౌంటర్లోను గర్ల్స్ తన భాగ్యాన్నిచూసి కుళ్ళుతున్నట్టుగా ఫీలయ్యింది. ఇప్పుడు తనే పొజిషన్‌లో ఉంది. అంతా తన అదృష్టం.

అతను: అతనే నాలుగు ఆర్టికిల్స్ కోసం నలభై రూపాయలు బిల్ చేసిన వాడే తన జతగాడు. ఇప్పుడు తను ఈ కౌంటర్ నంతటిని కొనేయగలడు. కాని ఇవన్నీ నా తాహతుకు సరిపోవు. సరిపోయేవి కావు.

అమ్దం ఉందాండి?

వనజలోని సేల్స్ గర్ల్ ఆత్మ మేలుకొంది.

అది ఆయిల్స్ కౌంటర్‌లో దొరుకుతుంది.

అది కాదండి. తలకి రాసుకొనేది.

పెర్‌ఫ్యూమ్డ్-కాస్ట్రాయిల్ కావాలా?

అదే. అదేదో కావలంతంది.

ఏది టాటా వాళ్ళది కావాలా? కాల్గేట్ కంపెనీదా?

ఎంతండి?

లార్జ్ సైజ్ ఎనిమిది రూపాయలయాభై పైసలు.

ఆ తాతోల్లది ఇచ్చెయ్యండి.

అరె తనెక్కడుంది.

మంచంమీద చలికి మూడంకె వేసుకుని ముసుగు కప్పుకొని పడుకొని ఉంది.

ఛ, ఎంత మంచి కల పాడు చేశాడు అమ్దంగాడు.

అటునుంచీ ఇటు దొర్లింది వనజ. ★

రు. 6000-00 విలువగల బహుమతులు గెలవండి: ఎంట్రీ ఫీజు లేదు.

సహాయమునకు 38 మొదటి బహుమతి : వాచీలు, కమెరాలు, టేపు రికార్డర్, రికార్డు మొత్తముగల నమూనా ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్‌లలో ఏదైనా ఒక బహుమతి కన్సొలేషన బహుమతి : అమెరికన్ డిజైన చీరలు లేక జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ సగం ధరపై. ఇతర వాటితో వేరుగా వున్న సొల్యూషనుకు మొదటి బహుమతి, అదేరకంగావున్న సొల్యూషనుకు కన్సొలేషను బహుమతి వుండును. ఇది ఒక సేల్సు ప్రమోషన్ పథకం. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధమైనది. ఆఖరు తేదీ : 8-12-77

| | | | |
|---|---|---|---|
| 2 | 17 | 14 | 5 |
| 12 | 7 | 8 | 11 |
| 9 | 10 | 13 | 6 |
| 15 | 4 | 3 | 16 |

తెల్ల కాగితముపై పదహారు ఖాళీ గదులను నమూనాలో వున్న విధంగా తయారుచేసి 3 (మూడు) నుండి 18 (పదునెనిమిది) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా, అడ్డముగా అయిమూలగా ఎటుకూడినా మొత్తం 42 (నలభై రెండు) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్ ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఇంటిమేషన్ లెటర్‌లో నీయబడిన విధంగా బహుమతులు పంపబడును. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. మొట్ట మొదటగా చేరిన ఎంట్రీకు ప్రత్యేక బహుమతిగా రు. 101/- నగదు ఇవ్వబడును.

Vijay Electronics (WAJ) Arjun Nagar, Green Park, New Delhi-16.

